# యంత్ర నిర్వహణతోనే అభివృద్ధి

**❖ నౌకాదళ వైస్-అడ్మిరల్ ఎన్.ఎం.నదప్ ❖ ప్రారంభమైన సీఎంఎస్ఐ జాతీయ సదస్సు**

విశాఖపట్నం, న్యూస్‌టుడే: దేశం ప్రగతిపథంలో పయనించాలంటే, అన్ని ప్రభుత్వ విభాగాలు, పారిశ్రామిక సంస్థల్లోని యంత్రాల పనితీరు, వాటి నిర్వహణ అంశాలు కీలకమని భారత నౌకాదళానికి చెందిన వైస్- అడ్మిరల్ ఎన్.ఎం.నదప్ పేర్కొన్నారు. డాల్ఫిన్ హోటల్లో శుక్రవారం ఉదయం కండిషన్ మోనిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రారంభమైన జాతీయ స్థాయి 'యంత్ర నిర్వహణ సమీక్ష' సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రమాదాలు వచ్చినప్పుడు మాత్రమే నివారణ చర్యలు చేపట్టే పద్ధతికి స్వస్తి చెప్పి, ముందుగానే యంత్ర నిర్వహణ విధానాలు అమలు చేయాలని సూచించారు. నిర్ణీత కాలావధుల్లో అన్ని భారీ యంత్రాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసి, వాటి పనితీరు మరింత మెరుగయ్యేలా, పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేసేలా అవసరమైన మరమ్మతులను ఎప్పటికప్పుడు చేయిస్తుండాలని చెప్పారు. ఇప్పటి వరకూ చేసిన పరిశోధనలతో రూపొందించిన 'స్మార్ట్ సెన్సర్లు' వంటివి సత్ఫలితాలు ఇస్తున్నాయని నదప్ చెప్పారు. కీలకోపన్యాసం చేసిన ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ బి.వి.ఎ.



**సదస్సులో వివరాలు అడిగి తెలుసుకొంటున్న నౌకాదళ అధికారి వైస్ అడ్మిరల్ ఎన్.ఎం.నదప్**